అడల్ట్స్ ఓన్లీ కథ A



# విషవలయం

కేంటీన్‌లో కూర్చుని ఇడ్లీ తింటున్నానే గానీ..కళ్ళు మాత్రం అప్పారావు కోసం అటూ ఇటూ వెదుకుతూనే ఉన్నాయ్.

అస్సలు వాడీరోజు ఆఫీసుకొచ్చాడో లేదో అంతకంతకీ ఆత్రుత పెరిగి పోతోంది.

అప్పటికీ కనబడిన వాళ్ళందరినీ వాడి గురించి అడుగుతూనే ఉన్నాను. ఎవ్వర్నడిగినా ఈరోజు వాడిని చూడలేదనే చెబుతున్నారు.

ఎలాగైనా వాడిని వెదికి పట్టుకోవాలి. ఇలాంటి అవకాశం ఎప్పుడో గానీ దొరకదు.

నా భార్య అరుణ, పిల్లలిద్దరితో కలిసి పెళ్ళికని రాజమండ్రి వెళ్ళింది. నాకు ఆఫీసులో అర్జంటు పనుందని చెప్పి నేను మాత్రం తప్పించుకున్నాను.

నా ఇంట్లో నేను అప్పుడప్పుడైనా... ఒంటరిగా ఉండడం భలే థ్రిల్లింగ్‌గా ఉంటుంది.

కానీ ఆ అవకాశం నాకు ఎప్పుడోగానీ దొరకదు.

నన్నొదిలి ఒంటరిగా ఎక్కడికైనా వెళ్ళడం ఇష్టపడని శ్రీమతీ, ఎప్పుడూ చదువులో మునిగిపోయి సెలవనేదే తెలీని పిల్లలూ.. ఏకాంతం అంటే నాకో అరుదైన వరం..మరి.

సరిగ్గా ఇలాంటి సమయంలోనే అప్పారావు నాకు ఆపద్బాంధవుడిలా అనిపిస్తాడు.


నాకు మందు కొట్టడం అలవాటు లేదు, కనీసం సిగరెట్ కాల్చడం కూడా ఇష్టం ఉండదు.

నా కొలీగ్స్ భాషలో చెప్పాలంటే నేనో 'చవట'గాణ్ణి. మర్యాదస్తులు మాత్రం నాకు పెట్టిన ముద్దు పేరు 'నిప్పు'.

గరిమెళ్ళ నాగేశ్వరరావు

నాలా సిన్సియర్‌గా ఉండేవాళ్ళు కోటికొక్కరుంటారు.. అంటూ మిత్రులంతా పొగడుతుంటే ఆ లేబుల్ కాపాడుకోవాలని నేను ఒక్కోసారి చాలా సరదాలని వదిలేసుకొంటుంటాను.

అలాంటి నాకు, అత్యంత రహస్యంగా అప్పారావుని పరిచయం చేసింది మాత్రం సుందరం.



సుందరం భలే విలాస పురుషుడు. అతడికిలేని అలవాటు లేదు. 'సకల గుణాభిరాముడంటూ' నిక్‌నేమ్ కూడా సంపాదించుకున్నాడు.

''జీవితం అనేది ఒక్కసారే దొరుకుతుంది. వీలైనంతవరకూ ఎంజాయ్ చెయ్యాలి'' అనేది సుందరం పాలసీ.

అప్పులవాళ్ళు వాడిని చూస్తే చప్పున జారుకొంటారు. పాతది తీర్చకపోగా, మరలా కొత్తది అడుగుతాడేమోనని.

బాస్‌కి అతడంటే భయం. ఏ వర్క్ ఇచ్చినా ఈజీగా చెడ కొట్టేస్తాడని.

ఇష్టం వచ్చినప్పుడు ఆఫీసుకొస్తాడు. కష్టం అనిపించగానే వెళ్ళిపోతూంటాడు.

''వీడికి ఉత్తిపుణ్యానికే జీతం ఇస్తున్నారు. దండగ'' అంటూ మిగతా కొలీగ్స్ అంతా గొణు

## ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది పోటీలో ఎంపికైన కథ

క్కుంటూ ఉంటారు.

ఎవ్వరేమనుకున్నా సుందరం మాత్రం.. ఏదీ పట్టించుకోడు.

ఒక రోజున అరుణా, పిల్లలూ ఊరికి వెళ్ళారు. నేను ప్రక్కనున్న హోటల్‌కి భోజనం చేద్దామని వెళ్ళాను. సరిగ్గా అప్పుడు తగిలాడు సుందరం.

''ఏంట్రోయ్.. రాంబాబూ.. ఇంట్లో గెటౌట్ అనేసారా... రోడ్డున పడ్డావ్'' అంటూ.

''కాదు ఇంట్లో ఎవరూ లేరు. ఒక్కడ్నే ఉంటున్నా''నని చెప్పాను.

### కూల్‌లేడీ

**అసలే అందంతో వెర్రెక్కించే ఫిగర్ ఆమెది. ఈ వేసవిలో మరింత సెక్సీగా కన్పిస్తూ అందర్నీ అలరించేందుకు సిద్ధమైంది మల్లికా షెరావత్. ఈ అందాలభామ ఇప్పుడు ఎక్కడబడితే అక్కడ నిలువెత్తు హోర్డింగ్స్‌లో 7అప్ యాడ్‌లో కన్పిస్తోంది. కైపెక్కించే ఈమె అందాలు యువతరాన్ని నిలువనీయకుండా ఉన్నాయి. ఈమెకున్న క్రేజ్‌ని సొమ్ముచేసుకోవ దానికి ఆ కంపెనీ ఈమెని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. ఆ కంపెనీ ఆలోచన కూల్‌గానే ఉన్నట్టుంది కదూ!**

భోజనాలు పూర్తయ్యాక, ''పద నేను కూడా నీతో మీ ఇంటికి వస్తాను'' అన్నాడు.

ఎక్కడో కొంచెం ఇబ్బంది అనిపిస్తోన్నా అయిష్టంగానే.. ''సరే.. రా..'' అన్నాను.

ఇంటికి వచ్చిన దగ్గర్నుండీ వాడి నోటికి అడ్డన్నదే లేదు.

జీవితానికి సంబంధించి ఏవేవో చాలా విషయాలు.. ఉదాహరణలతో సహా పెద్ద తత్వవేత్తలా చెబుతున్నాడు. కాస్సేపు వాడి మాటలు వింటే నేను కూడా ఆ ఊబిలో కూరుకుపోతానేమో అనుకున్నాను.

కొంచెం చనువు తీసుకుని, నన్ను ఎప్పట్నుంచో పట్టిపీడిస్తోన్న ఒక సందేహం వాడిని అడిగాను.


''ఒరేయ్ సుందరం.. నువ్విలా గాలికి తిరుగుతూంటే మీ ఇంట్లో వాళ్ళు నిన్ను ఏమీ అనరా'' అని.

కాస్సేపు ఆలోచించిన తర్వాత పెద్దపెట్టున నవ్వుతూ సుందరం...

''అందుకేరా బాబూ.. నీలాంటి వాళ్ళతో కలవకూడదు. నేను మరిచిపోయిన ఇంటినీ, బాధ్యతలనీ గుర్తుచేసి మూడ్ పాడు చేస్తారు. ఆ బాధ తట్టుకోలేక నేను మరో పెగ్గు లాగించాల్సి వస్తుంది'' అన్నాడు.

''సారీ.. నేను మామూలుగా అడిగాను. అంతే'' అన్నాన్నేను.

''సరే సరే.. నువ్వడిగావు కాబట్టే చెబుతున్నాను విను. మా ఇంట్లో నా మాటంటే ఎవ్వరికీ విలువ లేదు. నా జీతం తప్ప నేనెవ్వరికీ అవసరం లేదు. ఇలా తాగుతూ, తిరుగుతూ... తూలుతూ ఏ అర్ధరాత్రో ఇంటికెళతాను. తప్పనిసరన్నట్టు రాత్రంతా వాళ్ళు నన్ను భరిస్తారు. తిరిగి తెల్లారగానే నేను ఊరి మీదికి వచ్చేస్తాను. మా ఆవిడకి సీరియళ్ళ పిచ్చి, అబ్బాయికి క్రికెట్ పిచ్చి, అమ్మాయికి సినిమాలూ, షికార్ల పిచ్చి... ఎవ్వరి పిచ్చిలో వాళ్ళు ఆనందాన్ని పొందుతూ... ఒకరినొకరు ఇబ్బంది పెట్టకుండా సంతోషంగా గడిపేస్తున్నాం. ఒక్క మాటలో చెప్పాలంటే స్వేచ్ఛని సంపూర్ణంగా అనుభవిస్తోన్న హైటెక్ మోడల్ కుటుంబం మాది.. అహ్హహ్హహ్హ'' అన్నాడు సుందరం.



అతడు విషయాన్ని బాధపడుతూ చెబుతున్నాడో, ఆనందంగా చెబుతున్నాడో నాకు మాత్రం అర్థం కాలేదు.

అస్సలు కుటుంబంలో అందరూ ఒకరితో ఒకరికి సంబంధం లేనట్లు విచ్చలవిడిగా ఉండగలగడం, నా ఊహకే అందడం లేదు.

నేను చిన్నప్పట్నుండీ అమ్మా, నాన్నల అదుపాజ్ఞల్లో పెరిగాను. ఆ తర్వాత పెళ్ళయ్యాక కూడా పిల్లలకీ, భార్యకీ మనం ఆదర్శంగా ఉండాలి అనుకుంటూ చాలా బాధ్యతతో వ్యవహరించడం నాకు అలవాటుగా మారిపోయింది.

సుందరం చెప్పిన దాంట్లో ఎక్కడో ఏదో అభద్రతా భావం లీలగా నాకు గోచరిస్తోంది.

''రాంబాబూ... ఇవన్నీ ఇప్పుడెందుగ్గానీ.. ప్రస్తుతం నువ్వొక్కడివే కదా ఇంట్లో ఉంటున్నావ్. కలర్ టీవీ, సీడీ ప్లేయరూ రడీగా ఉన్నాయ్ కదా. కాస్సేపు నేనో సీడీ ఇస్తాను. పెట్టుకుని చూద్దామా'' అన్నాడు.

''ఏం సీడీరా బాబూ అది'' ఏదో కాస్త అనుమానంగానే అడిగాను.

''దీన్ని నీలిచిత్రం అంటారు. ఇంగ్లీషులో బ్లూ ఫిల్మ్. దీంతోపాటు మరో సీడీ ఉంది చూశావా. ఇది ప్రముఖ హీరోయిన్ నగ్న చిత్రం. ఏదో సినిమా షూటింగ్ సమయంలో స్టార్‌హోటల్ బాత్‌రూమ్‌లో ఆమె స్నానం చేస్తూంటే, రహస్యంగా చిత్రించింది. ఇప్పటికి పది సార్లు చూశాను. బాసూ.. ఫిగర్.. అదిరిపోయింది'' ఏదో తన్మయత్వంతో చెప్పుకుపోతున్నాడు వాడు.

నాకు మాత్రం ఒళ్ళంతా చెమట్లు పట్టేశాయ్. అక్కడా ఇక్కడా వినడమే తప్ప ఇప్పటివరకూ ఒక్కసారి కూడా నీలిచిత్రం చూడలేదు నేను.

నేను కాలేజీలో చదువుకునేటప్పుడు కూడా ఎప్పుడైనా మిత్రులంతా కలిసి సెక్స్ సినిమాలు చూసొచ్చి ఆ ముచ్చట్లు చెప్పుకొంటుంటే... చాటుగా విని ఆనందించే వాణ్ణి. కానీ సినిమాలకెళితే నా 'లేబుల్' ఎక్కడ చెడిపోతుందో అని చాలా జాగ్రత్తపడేవాణ్ణి.

''వద్దులే సుందరం...నాకు పెద్ద ఇంట్రెస్టు లేదు'' అన్నాను నసుగుతూ.

''నువ్వెక్కడ పాత కాలం వాడివిరా స్వామీ... పెళ్ళీడుకొచ్చిన పిల్లలుండి కూడా ఇదేదో తప్పు పనన్నట్టు అంత సిగ్గుపడతావ్. ఇప్పుడు పది రూపాయలు జేబులో ఉన్న పదమూడేళ్ళ పిల్లాడు కూడా సైబర్‌కేఫ్‌లో దూరి సరసాలాడుతూంటే..నువ్వింకా అంత మొహమాటపడతావేంటి..ఒక్కసారి చూడు..వదలమన్నా వదలవ్. ఆ హీరోయిన్ నిజంగా బాత్రూమ్‌లో స్నానం చేస్తోన్నప్పుడు..నువ్వో నేనో..చాటుగా చూడగలమా..? ఇదో అవకాశం..మనకి'' అంటూ సర్ది చెప్పాడు.

ఎక్కడో మనసు పొరల్లో మొత్తం మీద నాక్కూడా అదేంటో చూడాలన్న 'కాంక్ష' ఉండడం వలన మొహమాట పడుతున్నట్లు నటిస్తూనే..తలుపులూ, కిటికీ కర్టెన్లూ మూసొచ్చి, నెమ్మదిగా సీడీ ప్లేయర్ ఆన్ చేశాను.

ప్రముఖ హీరోయిన్..పూర్తి నగ్నంగా తెరమీద కనిపించేసరికి ఏదో తెలీని ఉత్కంఠత. ''పాపం ఆమెకి తెలీకుండా రహస్యంగా కెమెరాకెక్కించడం...దారుణం కదరా'' అన్నాను ఆ దృశ్యాన్ని చూస్తూనే సుందరంతో.

మరోసారి పళ్ళికిలించాడు సుందరం. ''ఇదేంట్రా బాబూ..ఇంకా ఇది చాలా తక్కువ. ఇప్పుడు మార్కెట్లో ఎలాంటి సీడీలు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయని. కాలేజీ కుర్రాళ్ళ రొమాన్సు, హోటళ్ళలో కొత్తజంటల హనీమూన్‌ల హాట్..హాట్ దృశ్యాలూ, వస్త్ర దుకాణంలో ట్రయల్ రూమ్‌లో కెమెరాకెక్కిన వన్నె చిన్నెలూ..ఫారిన్, లోకల్, ఇండియన్... ఇలా అన్ని రకాల సీన్లూ హాయిగా మనింట్లో కూర్చొనే, మూడో కంటికి తెలీకుండా ఎంజాయ్ చెయ్యొచ్చు'' అంటూ అసలు తత్వాన్ని బోధించాడు సుందరం.

అందులో 'మూడో కంటికి తెలీకుండా' అన్న విషయం నాకు భలే నచ్చింది.

''ఇంతకీ ఈ సీడీలన్ని ఎక్కడ దొరుకుతాయ్‌రా నీకు'' అని అడిగాను మాట వరసకన్నట్టు సుందరాన్ని.

అప్పుడు చెప్పాడు వాడు అప్పారావు పేరు. ఆనాటి నుంచీ నాకూ, అప్పారావుకీ మధ్య అనుబంధం అలా సాగుతూనే ఉంది.

సైబర్ కేఫ్‌లకెళితే ఎవ్వరైనా చూస్తారన్న భయం. సినిమా హాళ్ళలో నలుగురికీ దొరికిపోతామన్న సందేహం. ఇలాంటి వాటికి అతీతంగా పెద్ద మనిషిలా..'లేబుల్'ని కాపాడుకుంటూనే కావాల్సినంత అశ్లీలాన్ని ఎంజాయ్ చెయ్యడం..భలే మజాగా ఉంది.

''సార్..ఇవ్వాళ కాలేజి కుర్రాళ్ళ సీడీ దొరికింది. భలే ఉంది'' అంటూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త సీడీలు తెచ్చి ఇచ్చేవాడు.

టీవీ ఏంకర్లు, స్వామీజీలూ, సినిమా యాక్టర్లూ, అన్ని వయసుల వాళ్ళవీ రకరకాల భంగిమల్లో రాసలీలలని అప్పారావు చాటుగా అందించడం, నేను ఆనందించడం... అలా జరిగిపోతుంది.

నా ఆలోచనల్లో మునిగి ఉండగానే దూరంగా అప్పారావు కనిపించేసరికి ఎగిరి గెంతెయ్యాలనిపించింది. టిఫిన్ పూర్తి చేసి, చేతులు కడుక్కొని పరుగులాంటి నడకతో వెళ్ళి అప్పారావుని పక్కకి తీసుకెళ్ళాను.


ఖైనీ నమిలి నమిలి..గారపట్టిన పళ్ళను ఇకిలిస్తూ.. ''ఏంటి సారూ..ఇంటికాడ ఒక్కడే ఉన్నారా..ఏటి..భలే 'చక్రం' దొరికింది. పద్దెనిమిదేళ్ళ గుంటలది...సైబర్ కేఫ్‌లో సెక్స్ సినిమా చూస్తూ తట్టుకోలేక అక్కడే దుకాణం ఎట్టేశారు. దాన్నేమో..ఆడు సీక్రెట్‌గా సీడీ కెక్కించేశాడు. సారూ...గుంట భలే పుష్టిగా ఉంది సారూ..సినిమా స్టార్లు ఎందుకూ సరిపోరు. కాకపోతే కాస్తెక్కువ'' అన్నాడు అప్పారావు.

''కాస్ట్‌దేముందిలే..ఎంతైనా పర్వాలేదు. ముందు అదియ్యి'' అని తీసుకొని బనీన్ లోపల దాచేసుకున్నాను.

కళ్ళముందు అప్పారావు మాటలు పదే పదే దృశ్యాలై కదులుతూంటే.. ఆఫీస్ నుండి ఆదరాబాదరాగా ఇంటికొచ్చేశాను.

## హిట్ కాంబినేషన్

**ఎప్పుడు ఏ హీరోకి బ్రేక్ వస్తుందో ఎవరికీ తెలియదు. అదే చిత్రరంగంలో విచిత్రం. మాస్ హీరోగా పేరుతెచ్చుకున్న రవితేజ తనకిలాంటి జీవితం వస్తుందని ఊహించలేదంటున్నాడు. హిట్ చిత్రాల దర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న కొత్త చిత్రం 'విక్రమార్కుడు' రవితేజ స్టైల్‌కి తగ్గట్టుగా ఉంటుందంటున్నారు. అనుష్క హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం వండర్‌ఫుల్ మూవీ అవుతుందని రవితేజ ఆశాభావంతో ఉన్నాడు.**



తీరా సీడీ పెడదామనుకునేసరికి, కరెంటు పోయింది.


ఉస్సూరుమంటూ ఎదురుచూసి, చూసి విసుగెత్తాక రాత్రి పది గంటలకి వచ్చింది కరెంటు.

తలుపులన్నీ బిడాయించి, లుంగీ బిగించి ఆస్వాదించడం మొదలెట్టాను ఆ సీడీలో దృశ్యాలని.

ఇద్దరూ మంచి వయసులో ఉన్న పిల్లలు. సైబర్ కేఫ్‌లో తెరమీద నీలిచిత్రాన్ని చూస్తూ..ఏదో తమకంలో తేలిపోతూ తామెక్కడున్నామో కూడా మరిచిపోయి శృంగార చేష్టల్లో మునిగిపోయారు. చూస్తూండగానే ఒంటి మీద నూలిపోగు లేకుండా తయారయ్యారు ఇద్దరూ..నాకు ఒళ్ళు వేడెక్కిపోతోంది. గుడ్లప్పగించి రెప్పలు వెయ్యడం మరిచిపోయి మరీ..ఆ దృశ్యాలని పదే పదే రివైండ్ చేసుకొని

చూస్తున్నాను. ఒక దృశ్యం క్లోజప్‌లో అమ్మాయి ముఖం స్పష్టంగా కన్పించింది. అంతే..వెయ్యి వోల్టుల విద్యుత్ షాక్ తగిలింది నాకు. తలకెక్కిన తమకం ఒక్కసారిగా దిగిపోయింది. కారణం ఆ అమ్మాయి నాకు బాగా తెలుసున్న అమ్మాయే.. అదే.. సుందరం కూతురు.

ఒక్కసారిగా నాకు సభ్యత గుర్తొచ్చింది. సీడీ తిరగడం ఆగిపోయింది. బుర్ర తిరగడం మొదలయ్యింది. ఇప్పుడు ఇక్కడ నాతోపాటు సుందరం కూడా ఉండి ఉంటే... అమ్మో... ఆ ఊహ కూడా భరించలేను. ఆ అమ్మాయి స్థానంలో నా కూతురు ఉండి ఉంటే..ఒళ్ళంతా భయంతో జలదరించింది. ఇన్నాళ్ళుగా నేను చేస్తోన్న తప్పేంటో



## మరో సంచలనం

**తెలుగులో ఇప్పుడు తమిళ హీరోల హవా నడుస్తోంది. అపరిచితుడుగా జనాన్ని అలరించిన విక్రమ్ ఇప్పుడు భీమగా జనం ముందుకి రాబోతున్నాడు. ఈ చిత్రం షూటింగ్ తమిళంలో ఇప్పటికే ప్రారంభం అయింది. త్వరలో తెలుగులో ప్రారంభం కానుంది. నానాపటేకర్ ఈ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించడానికి అంగీకరించాడంటున్నారు. అందాలతార త్రిష ఈ చిత్రంలో విక్రమ్ సరసన నటిస్తోంది.**

క్రమంగా అర్థమౌతోంది.

సుందరంలాంటి విలాస పురుషులే కాకుండా, మర్యాదస్తుడి ముసుగులో నాలాంటివాళ్ళు కూడా ఈ వ్యాపారాన్ని ప్రోత్సహించడం వల్లనే.. అది విషయవలయంలా అల్లుకుని..చివరికి సొంత పిల్లల మెడకే చుట్టుకుంది.

అపరాధ భావం నాలో మానవత్వాన్ని నిలదీసి చెంపదెబ్బలు కొడుతోంది. ఇతరుల శరీర తత్వాన్ని చాటుగా చూసి ఆనందించడమనే వికృత వినోదాన్ని విజ్ఞానశాస్త్రం సాయంతో వ్యాపార సరుకు చెయ్యడం..ఎంత ప్రమాదమో నాకు తెలుస్తోంది. ఆ అమ్మాయి కూడా నా కూతురిలాంటిదే.

సుందరం బాధ్యతా రాహిత్యం వల్లనే... ఆ అమ్మాయి బహుశా ఈ విషవలయంలో తెలీకుండా ఇరుక్కొని ఉండొచ్చు. అది అలా అలా క్రమంగా ప్రాకి.. రేపు నా కూతురిలాంటి వాళ్ళని కూడా.. అమ్మో..వద్దు..ఈ ఆలోచన కూడా భరించలేను..నేను.

రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు. తెల్లారేసరికి ఫోన్ కాల్...సుందరం కూతురు ఆత్మహత్య చేసుకుందని.

హడావుడిగా సుందరం ఇంటికి వెళ్ళాను నేను. వాడినెప్పుడూ విలాసంగానే తప్ప విషాదంలో చూడని నేను తొలిసారిగా..చిన్నపిల్లాడిలా వెక్కి...వెక్కి ఏడుస్తోన్న సుందరాన్ని చూశాను.

నన్ను చూడగానే వచ్చి...గట్టిగా వాటేసుకుని భోరుమన్నాడు.

''ఒరే రాంబాబూ..వాళ్ళకి కావాల్సినంత స్వేచ్ఛనిచ్చానురా. నేను ఎప్పుడూ దేనికీ అడ్డుచెప్పలేదు. ఏమయ్యిందో తెలీదు ఇలా..జరిగిందిరా'' అంటూ గుండెలవిసేలా రోదిస్తున్నాడు.

'అంటే వీడికి అసలు విషయం తెలీదన్న మాట' అనుకుని నాలో నేనే-

'ఒరేయ్..నాకు తెలుసురా..ఈ దోషంలో నీకూ, నాకూ, అప్పారావుకీ, ఇంకా మనలాంటి అనేకమందికి భాగముందిరా... దీని గురించి ఆలోచించి అర్జంటుగా ఆపకపోతే..ఈ విషవలయంలో సమాజం మొత్తం ఇరుక్కుంటుందిరా' అనుకున్నాను మౌనంగా.

☆

